తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
3 సెప్టెంబర్ 2026
పేజీలు : 08




గురుకులం అంటే పేద విద్యార్థులకు భరోసా.. భవిష్యత్తుకు బాట వేయాల్సిన విద్యాలయం. కానీ కమ్మదనం గురుకులంలో మాత్రం వరుస విషాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం పదో తరగతి విద్యార్థిని గాయత్రి రైలు పట్టాలపై మృతిచెందగా.. తాజాగా ఇంటర్మీడియట్ విద్యార్థిని అశ్విని గురుకులంలోనే ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. చదువులో వచ్చిన మార్కులే కారణమని సిబ్బంది చెబుతున్నా.. విద్యార్థులపై ఒత్తిళ్లు, గురుకుల నిర్వహణ తీరుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు కమ్మదనం గురుకులంలో ఏం జరుగుతోంది.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత ఎక్కడ?



### ఎనిమిదేళ్లు ఉంటే మూడు మార్కులేనా..?

గత ఎనిమిది సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గురుకుల వసతి గృహంలో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు చదువుకుంటుంది అశ్విని. కానీ ఎనిమిదేళ్లుగా ఇదే గురుకుల వసతి గృహంలో చదువుకుంటు న్న అశ్విని అనే విద్యార్థినికి కెమిస్ట్రీ సబ్జెక్టులో యూనిట్ పరీక్షకు 23 మార్కులకు గాను కేవలం మూడు మార్కులు మాత్రమే వచ్చాయని, అందుకే అశ్విని మనస్తాపానికి గురై ఉరివేసుకొని చనిపోయిందని గురుకుల సిబ్బంది చెప్పడం విడ్డూరకరం. అయితే సిబ్బంది మరియు అధికారుల పనితీరు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

# అప్పుడు గాయత్రి ఇప్పుడు అశ్విని

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** విద్యార్థులపై గురుకుల ఉపాధ్యాయుల ఒత్తిళ్ల వల్లనా, మానసిక వేదనతోనా తెలియదు కానీ, ఆ గురుకుల వసతి గృహంలో విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. 29 మార్చి, 2022లో నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లి గ్రామానికి చెందిన సరస్వతి, చిన్నకిష్టయ్యల కూతురు బండారి గాయత్రి కమ్మదనం గురుకుల వసతి గృహంలో పదో తరగతి చదువుతుండేది. అయితే వసతి గృహం నుంచి ఇంటికి వెళ్లిన గాయత్రి, తిరిగి ఇంటి నుంచి వసతి గృహానికి వెళ్తున్నానని చెప్పి తెల్లవారుజామున షాద్‌నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్డులో గల రైల్వే పట్టాలపై పడి ఛిద్రమైపోయింది. అప్పుడు ఈ ఘటనతో గాయత్రి తల్లిదండ్రులు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేశారు. గురుకుల వసతి గృహం వద్దకు వెళ్లి సిబ్బందిని నిలదీశారు కూడా. వసతి గృహం సిబ్బందితో గాయత్రి ఫోన్‌లో మాట్లాడినట్లు కాల్ డేటా తీయాలని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఈ ఘటనపై రైల్వే పోలీసుల నుంచి షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత బుధవారం నాడు ఇదే వసతి గృహంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని కిష్టమ్మగడ్డ తండాకు చెందిన మూడావత్ అశ్విని ఇదే వసతి గృహంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయింది. గమనించిన గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అశ్విని మృతి చెందిందని చెప్పడంతో వినిపించుకోకుండా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇలా కమ్మదనం గురుకుల వసతి గృహంలో విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి.

### డెడ్ బాడీ ఉస్మానియాకు..

ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ మనిషిని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రి నుంచి లేదా ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తారు. కానీ అశ్విని ఘటనలో మాత్రం అప్పటికే అశ్విని మృతి చెందిందని షాద్‌నగర్ డ్యూటీ డాక్టర్లు తేల్చి చెప్పగా, ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, అక్కడ కూడా అశ్విని మృతి చెందిందని తేల్చాక కూడా అశ్విని డెడ్ బాడీని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు గురుకుల సిబ్బంది. స్థానికంగా అశ్విని డెడ్ బాడీ ఉంటే విద్యార్థి సంఘాల ఆందోళన మొదలవుతుందనే ఉస్మానియాకు తరలించారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలా కమ్మదనం గురుకుల వసతి గృహంలో విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి.

## వైద్యుడిగా మారిన డీఎంహెచ్‌వో..
# రోగికి స్వయంగా చికిత్స

### కుషాయిగూడ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ... సేవలపై సమీక్ష



*మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :* సాధారణంగా తనిఖీలకు వెళ్లే అధికారులు రికార్డులు, సదుపాయాలను పరిశీలించి వెళ్లిపోతారు. అయితే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డా.కె.ఆనంద్ మాత్రం భిన్నంగా వ్యవహరించారు. కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అధికారిగా కాకుండా వైద్యుడి పాత్రలోకి మారి ఓ రోగిని స్వయంగా పరీక్షించారు. రోగి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సలహాలు అందించి మందులు సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఆయన ఈ చర్య చేపట్టినట్లు వైద్య వర్గాలు పేర్కొన్నాయి. రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్న డీఎంహెచ్‌వో, అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, సేవల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో సమావేశమై సేవల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. ప్రతి రోగికి సమయానికి, గౌరవప్రదంగా, నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.

## అనధికార నిర్మాణాలపై
# ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్

- 10 రోజుల్లో 154 అక్రమ నిర్మాణాల గుర్తింపు.. కూల్చివేత చర్యలు
- మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు ముమ్మరం




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలో ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి మొత్తం 154 అనధికార నిర్మాణాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటిపై నిబంధనల ప్రకారం కూల్చివేత చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మూడు జోన్ల వారీగా చూస్తే శేరిలింగంపల్లి జోన్‌లో 69, కూకట్‌పల్లి జోన్‌లో 33, కుత్బుల్లాపూర్ జోన్‌లో 52 అనధికార నిర్మాణాలను గుర్తించారు.

మిగతా 12లో..

## 1000 రోజుల పాలనపై
# బీఆర్ఎస్ సమరశంఖం

### ఉప్పల్‌లో భారీ ధర్నా.. గాడిదలతో వినూత్న నిరసన

- 420 అడుగుల బ్యానర్ ప్రదర్శన.. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీత
- ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందంటూ బీఆర్ఎస్ ఆరోపణ

12



## వెయ్యి రోజుల పాలన.. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ డిమాండ్

12

# హయత్‌నగర్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం



**హయత్‌నగర్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హయత్‌నగర్ జోన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల, జోనల్ స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.
మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 15వ తేదీన కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. మండల స్థాయి పోటీల్లో విజేతలు, రన్నరప్ జట్లను జోనల్ స్థాయి పోటీలకు పంపించాలని నిర్ణయించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, వారిలో పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో హయత్‌నగర్ మండల విద్యాధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, జోనల్ సెక్రెటరీ నిర్మల, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు చంద్రమోహన్, రూబీ, ఉషాకిరణ్, డా. స్వాములు, నరసింహారావు, గోపాల్ సింగ్ తో పాటు పీఈటీలు సాయిరాం, సారయ్య, గణేష్, మధుసూదన్, వివిధ ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం




**శంకర్ పల్లి, సెప్టెంబర్ 2(జనం సాక్షి)**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి ఆరోపించారు.శంకర్‌పల్లి చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారంతో పాటు నగదు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు,సర్పంచులు శేఖర్, మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి నాయకులు శ్రీధర్,లింగం ముదిరాజ్, మహేందర్ రెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి, వాసుదేవ్,విజయ్కుమార్,నరసింహారెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, సీతారాం రెడ్డి, శ్రీపాల్ రెడ్డి,మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కు కాంగ్రెస్ నేతల ఘన నివాళి



**ధారూర్,సెప్టెంబర్ 2(జనంసాక్షి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని ధారూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,డీసీసీ కార్యదర్శి బాబా ఖాన్, మాజీ ఉపసర్పంచ్ యూనుస్ ఇబ్రహీం,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.మల్లేష్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ దావూద్, వార్డు సభ్యులు శ్రీశైలం, జాకీర్,రాము గౌడ్, బి.యాదయ్య, తిమ్మానగర్ శివ,ఎల్ఎన్ తండా శీను,మోసిన్ ఖురేషితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కులు అణిచివేస్తే సమరశీల ఉద్యమాలు నిర్మిస్తాం

## ఇబ్రహీంపట్నం వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో జెన్ జీ సదస్సు




**రంగారెడ్డి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**విద్యావ్యవస్థను ప్రైవేటీకరిస్తూ, ప్రశ్నించే విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార సరుకుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ఎస్ఎఫ్ఐ అఖిల భారత జాయింట్ సెక్రటరీ, జేఎన్‌యూ విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షురాలు ఐషీ ఘోష్ నిప్పులు చెరిగారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలో వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జెన్ జీ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హాలు కిటకిటలాడేలా తరలివచ్చిన విద్యార్థి, యువజన లోకంతో సభ మార్మోగగా, ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా ఐషీ ఘోష్ ప్రసంగించారు. జంతర్ మంతర్ వేదికగా సాగిన చారిత్రాత్మక విద్యార్థి ఉద్యమ విజయం కేవలం కొద్దిమందిది కాదని, స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని రోడ్లపైకి వచ్చిన ఈ తరం మొత్తానిదని ఆమె స్పష్టం చేశారు. అధికార పీఠాల్లో కూర్చున్న నిరంకుశ పాలకుల బలం కంటే, వీధుల్లో నిలబడిన ప్రజల ఐక్య శక్తే ఎల్లప్పుడూ మహత్తరమైనదని చరిత్ర నిరూపించిందని ఉద్ఘాటించారు. ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమం ఆకస్మికం కాదన్నారు. గత 12 ఏళ్లుగా ఈ దేశంలో పాలకుల వినాశకర విధానాల వల్ల కుమిలిపోతున్న యువత ఆక్రోశానికి జంతర్ మంతర్ ఉద్యమం ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. మే 15న సుప్రీంకోర్టు విచారణలో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారు విద్యార్థులను 'రక్తపింజరులు', 'పరాన్నజీవులు' అని సంబోధించడాన్ని తీవ్రంగా నిరసించారు. శ్రమజీవుల పిల్లలెవరూ పరాన్నజీవులుగా మారాలని కోరుకోలేదని, ఈ దళారీ వ్యవస్థే వారిని వీధుల్లోకి నెట్టిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీలు, కన్నీళ్ల వ్యాపారంగా సాగుతోందన్నారు. 2026లో జరుగుతున్న 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీలు కొత్తవేమీ కాదని, 2024లోనూ ఇదే జాతీయ పరీక్షల సంస్థ హయాంలో పేపర్లు లీకయ్యాయని ధ్వజమెత్తారు. రోజుకు 10–12 గంటలు కష్టపడి, ఆటపాటలను త్యాగం చేసి చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలతో ఎన్ టీఏ ఆడుకుంటోందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ వ్యాపారులకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు. పోటీ పరీక్షల కుంభకోణాలు, పేపర్ లీకేజీల వల్ల మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న 22 మంది విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఐషీ ఘోష్ డిమాండ్ చేశారు. అవి ఆత్మహత్యలు కావనీ, పాలకుల అసంబద్ధ విధానాలు చేసిన దారుణమైన 'సంస్థాగత హత్యలే' అని మండిపడ్డారు. గత 7 ఏళ్లలో దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఒక్క ఘటన దేశవ్యాప్తంగా వేలాది జంతర్ మంతర్ ఉద్యమాలకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. పోలీసులు లాఠీ ఛార్జీలు, బాష్పవాయు గోళాలు ప్రయోగిస్తున్న వేళ, విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జరిపిన 37 రోజుల సుదీర్ఘ పోరాట ధాటికి తలొగ్గి నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. కత్తి కంటే పెన్ను పదునైనదని, దానితోనే ఈ సమాజంలో విప్లవాత్మక మార్పు సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రజనీకాంత్, టి. నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. కిరణ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం. మమత, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.వై. ప్రణయ్, బి. శంకర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశీ, ఎరుపుల తారంగ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, శ్రీకాంత్, నాయకులు వేణు, జస్వంత్, అజయ్, సిద్దు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యిరోజుల పాలనపై..ఆరు రోజుల అవిశ్రాంత పోరాటం

## 7న జిల్లా కలెక్టరేట్ ముట్టడి
## 5న అన్ని పంచాయతీల ఎదుట ధర్నాలు



**రంగారెడ్డి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ఆరు రోజుల పాటు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, సాగర్ రహదారి బీఆర్ఎస్ దిగ్బందించారు. మార్కెట్ యార్డ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 420 హామీల అమలులో వైఫల్యాలతో కూడిన 420 అడుగుల ప్రభుత్వ హామీల బ్యానర్ ప్రదర్శనలో హైలెట్ గా నిలిచింది. దారి పొడవునా నిరసన జ్వాలలతో హోరెత్తించారు.హైవేపై ఇరువైపులా ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు.420 హామీలు, ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం పీఠం ఎక్కిందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు భరోసా, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ప్రతి కుటుంబానికి సంక్షేమ హామీలు ఇస్తామని చెప్పింది. మహిళలకు తులం బంగారం, స్కూటీ వంటి హామీలను కూడా ప్రచారం చేసిందని విమర్శించారు. కానీ నేడు ఆ హామీల అమలు గాలిలో దీపంలా మారిందన్నారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం తగదని ఆయన హెచ్చరించారు. హామీల అమలు తీరుపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదీ వరకు దశల వారీగా నిర్వహించే కార్యాచరణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆయా మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, రమేష్, కర్నాటి రమేశ్ గౌడ్, వంగేటి లక్ష్మా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నం లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2(జనం సాక్షి )** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు మరియు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ప్రజాసేవ నేటి తరానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో అందులకు రేషన్ కిట్ల ను పంపిణీ చేసారు.సమాజంలోని నిరుపేదలకు అండగా నిలవడమే వైఎస్సార్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి దొంగల ముఠా కలకలం

- ఇళ్లలోకి చొరబడేందుకు యత్నం. మహిళ కేకలతో పరార్
- సీసీటీవీలో రికార్డైన దృశ్యాలు.. ముఠా కోసం పోలీసుల గాలింపు



**ఉప్పల్ సెప్టెంబర్ 02 ( జనం సాక్షి ) :** ఉప్పల్ గ్రీన్‌ల్యాండ్స్ కాలనీలో అర్ధరాత్రి నలుగురు అనుమానితులు సంచరిస్తూ ఇళ్లను లక్ష్యంగా చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇళ్లలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.అర్ధరాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు కాలనీలోని పలు ఇళ్ల సమీపంలో అనుమానాస్పదంగా సంచరించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కనిపించినట్లు స్థానికులు తెలిపారు. కొందరు ఇళ్ల తలుపులు, పరిసరాలను పరిశీలిస్తూ చోరీకి ప్రయత్నించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే సమయంలో ఓ మహిళ అనుమానితులను గుర్తించి అప్రమత్తమైంది. వెంటనే గట్టిగా కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పరుగులు తీసినట్లు సమాచారం. దీంతో చోరీ ప్రయత్నం విఫలమైనట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వీడియోలో కనిపిస్తున్న వ్యక్తుల ఆధారంగా పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి అనుమానితుల ఆచూకీ కోసం గాలింపు చేపడుతున్నట్లు తెలిసింది.అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కాలనీలో సంచరించడంతో గ్రీన్‌ల్యాండ్స్ కాలనీ వాసుల్లో ఆందోళన నెలకొంది. కాలనీలో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ పెంచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# పేద విద్యార్థులకు.ఎమ్మెల్యే భరోసా

## బడి కావాలన్న.... చిన్నారులు,ముందడుగు వేసిన ఎమ్మెల్యే



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి):** ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చి ఉండడానికి ఇల్లు లేక గుడిసెల్లో జీవిస్తూ కాలం గడుపుతున్న చిన్నారులు పలక బలపం పట్టి అక్షరాలు నేర్చుకునేందుకు సిద్ధమయ్యారు గత సంవత్సరం నుండి పాఠశాలకు వెళ్తు చదువుకుంటున్న చిన్నారులకు తమ నివాసం ఉండే ప్రాంతంలోనే పాఠశాల కావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ దృష్టికి విద్యార్థులు తమ సమస్యను తీసుకెళ్లారు దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దాతల సహకారంతో పాఠశాలను నిర్మించేందుకు సిద్ధమయ్యారు..నివాసం ఉంటున్న చోటనే బడి..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..సంచార జాతుల పిల్లలు ఎక్కడెక్కడికో వెళ్లి చదువుల కోసం ఇబ్బంది పడటం సరికాదని, వారు ఉన్నచోటనే 10 శాతం ప్రభుత్వ స్థలంలో వారికి బడి నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీర్మానించారు. దాతల సహకారంతోపాటు తన సొంత డబ్బులతో పాఠశాల భవనాన్ని నిర్మించి పిల్లలకు చదువును చేరువయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలు చదువుకోవాలని ఆసక్తి ఉండడం గొప్ప విషయమని, అలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పిల్లలు భవిష్యత్తులో ఎంత ఉన్నతికి ఎదగాలనుకున్న తన సహకారం తప్పనిసరిగా ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సైతం ఎమ్మెల్యే కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,ఎంఈఓ మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, కౌన్సిలర్ కోప్పునూరు ప్రవీణ్ కుమార్, లింగారెడ్డిగూడెం ఉప సర్పంచ్ అశోక్ తదితరులు ఉన్నారు..

# నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర

## స్వచ్ఛ తాండూర్ అందరి బాధ్యత :ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి)**నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారంతాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక స్కిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు ఎంతో సందేశాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా చక్కటి సందేశాన్ని అందించారని అన్నారు.స్వచ్ఛమైన తాండూర్ నిర్మాణం కేవలం మున్సిపల్ శాఖ బాధ్యత మాత్రమే కాదు. పట్టణంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇల్లు, మన వీధి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ తాండూర్ సాధ్యమవుతుందిని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని వ్యాపారవేత్తలందరూ స్వచ్ఛ తాండూర్ కై కృషి చేయాలి. పిల్లల్లో చిన్నప్పటి నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి తాండూర్ పట్టణాన్ని మరింత పరిశుభ్రమైన, అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చక్కటి కార్యక్రమంను నిర్వహించిన తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కమీషనర్ రాకేష్ రెడ్డి, కౌన్సిలర్స్ ను, మున్సిపల్ సిబ్బందిని, విద్యార్థులను, పాఠశాల యాజమాన్యంను అభినందించారు.



# మహానేత వైఎస్ఆర్ కు ఘన నివాళులు



**మొయినాబాద్: జనం సాక్షి సెప్టెంబర్ 02** ముఖ్యమంత్రి దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మండలం అమలాపూర్ చౌరస్తాలోని జేబీఐటీ వద్ద నివాళులు అర్పించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొలిగిద్ద సత్యనారాయణ, మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి చేగూరి రామక్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మాజీ మండల అధ్యక్షుడు తమ్మలి మానయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మాడి వెంకట్ రెడ్డి, సర్పంచులు, ఈ కార్యక్రమంలో జయరాం రెడ్డి మాడి దయాకర్ రెడ్డి జగన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసుల వినతి



**ఎల్బీనగర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జానకి ఎన్‌క్లేవ్‌లో రోడ్ నంబర్--13 సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు.జానకి ఎన్‌క్లేవ్ సీనియర్ సిటిజన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బిలి జీవన్, జనరల్ సెక్రెటరీ ఎస్. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ మాధవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్ మరియు రాఘవేంద్ర హోటల్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు కాలనీలో డ్రైనేజీలో కలవటం మురుగునీరు కాలువలు నిండిపోయి సిసి రోడ్ల మీదకి రావడంతో చాలా దుర్గంధ పరిస్థితి ఏర్పడిందని చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఈ సందర్భంగా అన్నారుకాలనీలో నెలకొన్న ఈ డ్రైనేజీ సమస్యలకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు మధు యాష్కీ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ గౌడ్, సీనియర్ సిటిజన్లు లక్ష్మారెడ్డి, దామోదర్ రెడ్డితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి)**తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి అనిఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం తాండూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్అందించిన పథకాలు నేటికీ ఆదర్శమన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1,000 రోజుల ప్రజా పాలన సంబరాలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సమీర్ కౌశల్ హాజరై కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, ముఖ్య నాయకులు బీకే శ్రీనివాస్, జీఎన్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, యూసుఫ్ భాయ్, పిట్టల నాగరాజు, వైనాల ప్రవీణ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, రామచందర్, బాబు, సత్యనారాయణ, ఎస్సార్ ప్రసాద్, ఆశా, శారద, భూదేవి, ఇంద్ర, సుమలత యాదవ్, ఫరీద్, సయ్యద్ మబ్బు, ఫరూక్, సురేష్ సింగ్, పార్థు, బ్రహ్మయ్య, రామకృష్ణ, రాము, లఖన్, వెంకన్న, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**ఎంబీసీ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలను బుధవారం వినాయకనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు గుత్తి రామచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బద్దం పరశురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, అంజయ్య, ఎం.ఆర్.శ్రీనివాస్ యాదవ్, కృష్ణమూర్తి గౌడ్, ఫరీద్, శేఖర్ గౌడ్, సాయి ముదిరాజ్, పేపర్ శీను, ఉమేష్, రంజిత్, సాయిరాం, వెంకటేష్ చారి, సాయి, స్వామి, లక్ష్మి, అరుంధతి, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష సాధింపు కేసులు పెట్టొద్దు

### సీపీ కి ఎమ్మెల్యే వినతి



**మల్కాజిగిరి సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపు తప్పుడు కేసులు నమోదు చేయకుండా చూడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్ శ్రేణులపై రాజకీయ నాయకుల ఒత్తిడితో అక్రమ కేసులు బనాయించకుండా సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నమోదైన కేసుల్లోని వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరంగా, నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.దీనిపై సీపీ సానుకూలంగా స్పందిస్తూ, విషయాన్ని పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, పార్టీ నాయకులు జేఏసీ వెంకన్న, హేమంత్ పటేల్, గౌస్ ఇమ్రాన్, బంటి, మాశెట్టి అనిల్, నర్సింగ్‌రావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లల గుండెల్లో గూడు కట్టుకున్న ఆప్యాయత

## అమ్మలా ఆదరించి.. అక్కలా ఆడించి

### పిల్లలతో ఆనందంగా కంజెర్ల విజయలక్ష్మి యాదవ్



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి)**ఓ సాధారణ సాయంత్రం.. అస్తమిస్తున్న సూర్యుడు, పూరి గుడిసెల మధ్య చిన్న వీధి. అక్కడ ఒక్కసారిగా పిల్లల కేరింతలు మిన్నంటాయి. కారణం – వారి మధ్యకు వచ్చిన ఒక ఆప్యాయత రూపం.కంజెర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ కంజెర్ల విజయలక్ష్మి యాదవ్ తాండూరు పర్యటనలో భాగంగా స్థానిక పిల్లలను కలిశారు. ఖరీదైన వేదికలు కాదు, ఆడంబరాలు కాదు.. నేల మీదే వారితో పాటు కూర్చుని, వారి లోకంలో ఒకరైపోయారు.చిన్నారులందరూ విక్టరీ సింబల్ చూపిస్తూ మేము గెలుస్తాం అన్నట్లుగా నవ్వుతుంటే, వారి మధ్యలో చీరకట్టులో అమ్మలా కూర్చున్న విజయలక్ష్మి యాదవ్ చిరునవ్వు ఆ ఫోటోకే ప్రాణం పోసింది. సేవకు, ఆప్యాయతకు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేసిన ఒక అందమైన జ్ఞాపకం. ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆమె, పిల్లల చదువు, వారి భవిష్యత్తు కోసం ఎప్పుడూ తపన పడుతుంటారని స్థానిక మహిళలు చెబుతున్నారు.అందుకే ఆ పసి మొగ్గల మనసులో ఆమె ఒక నాయకురాలు కాదు.. ఒక అక్క, ఒక అమ్మ. అందుకే ఈ ఫోటో ఇప్పుడు తాండూరులోనే కాదు, సోషల్ మీడియాలో నిలిచిపోయింది.

# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



**మల్కాజిగిరి సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**పేదల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సీనియర్ నేత దివంగత జీడి శ్రీనివాస్‌గౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కొనియాడారు. డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి, జీడి శ్రీనివాస్‌గౌడ్ మూడో వర్ధంతిని పురస్కరించుకుని మల్కాజిగిరి గాంధీపార్క్‌లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్‌గౌడ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్‌జిత్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ పరిశీలకుడు షమీర్ కౌశల్, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరై వైఎస్సార్, శ్రీనివాస్‌గౌడ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేదల గుండెల్లో నిలిచి ఉన్నాయని, మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్‌గౌడ్ ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేస్తూ, కార్మిక వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమకుమార్, వెంకటేశ్ యాదవ్, బి.కె.శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్.ప్రసాద్,జి.ఎన్.వి.సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, ప్రవీణ్, సత్యమూర్తి, పీట్ల నాగరాజ్, శ్రీకాంత్, యూసుఫ్, రాఘవన్, లక్ష్మి, సత్యనారాయణ, మహేందర్‌గౌడ్, గౌస్‌భాయ్, కొండాగౌడ్, రవీందర్‌రెడ్డి, నగేష్‌గౌడ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, సంజయ్, ఆశ, శారద, భూదేవి, ఇంద్ర, అసిమ్, రాజు, కుమార్‌గౌడ్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు

## ఘనంగా సన్మానించిన యూనియన్ నాయకులు



**బోడుప్పల్-జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉప్పల్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి శ్రీరాములు నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండి శ్రీరాములు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సేవా భద్రత అంశాలపై యూనియన్ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఉద్యోగులు సంస్థకు వెన్నెముకలాంటివారని, వారి సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనియన్ బలోపేతం కావడం ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి మరింత సమర్థవంతంగా చేరుతాయని పేర్కొన్నారు.ఉప్పల్ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదల, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నాయకత్వంతో కలిసి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.యూనియన్ నాయకులు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ రంగాల్లో విశేష అనుభవం కలిగిన బండి శ్రీరాములు గౌరవ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఉప్పల్ డిపో ఎంప్లాయిస్ యూనియన్‌కు మరింత బలం చేకూర్చే అంశమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో, పరిష్కార మార్గాలను అన్వేషించడంలో ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల ఐక్యత, సంఘటిత శక్తి ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, ఈ దిశగా యూనియన్ మరింత చురుకుగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాఘవులు, జీహెచ్‌జెడ్ అసిస్టెంట్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజినల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ భాను, హైదరాబాద్ రీజినల్ సెక్రటరీ పాపయ్య గౌడ్, ఉప్పల్ డిపో అధ్యక్షుడు కాంతారావు, ఉపాధ్యక్షుడు సత్తయ్య గౌడ్, డిపో సెక్రటరీ ఎం.ఎస్. నారాయణ, జాయింట్ సెక్రటరీ సైదులుతో పాటు పలువురు యూనియన్ నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొని బండి శ్రీరాములకు అభినందనలు తెలిపారు.

## నేటి నుంచి కొడంగల్ కు ఎలక్ట్రిక్ బస్సులు



కొడంగల్, సెప్టెంబర్ 02 (జనం సాక్షి): కొడంగల్ పట్టణ ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం కల్పించే దిశగా కొడంగల్ నుంచి హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ బస్సుల సర్వీసులు ప్రారంభమయ్యాయి. కొడంగల్ బస్టాండ్‌లో కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ జెండా ఊపి ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సుల సర్వీసులు అందుబాటులోకి రావడం వల్ల కొడంగల్ ప్రాంత ప్రజలకు హైదరాబాద్‌కు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని తట్టలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సభలో ఇచ్చిన మాట నెరవేర్చడమే నా లక్ష్యం

## ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే కూతురిని గొల్లగూడ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేసిన ఉపసర్పంచ్ మహేందర్



**నవాబుపేట్ సెప్టెంబర్ 2 ( జనం సాక్షి)** నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక ఉపాధ్యాయులు వేరే గ్రామాలలో ఉన్న పాఠశాలలకు వెళ్లి విద్యను అందిస్తున్న ఘనత ఉపాధ్యాయులది అంటూ పిల్లలు ఉండే చోటు పాఠశాలలే అంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకుబడికి వెళ్లే బాల బాలికలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు బుధవారం గొల్లగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉప సర్పంచ్ మహేందర్ కూతురు శంకర్పల్లి ప్రైవేట్ స్కూలుకు వెళుతున్నటువంటి విద్యార్థిని ప్రైవేట్ స్కూలుకు బందు చేసి గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం అడ్మిషన్ చేశారు. మహేందర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉండాలంటే మన గ్రామం నుండి మన పాఠశాలలో విద్యార్థులను చేర్పించినట్లైతే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సరి అయిన విద్యను అందించినట్లయితే వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరేవరకు విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చి దిగుతారని అందుకు తాను కూడా తన కూతుర్ని గ్రామంలోని ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో గత వారం రోజులకు క్రితం పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ జరిగిన సందర్భంగా గ్రామంలోని ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక ఉపాధ్యాయులు వేరే గ్రామాలకు వెళ్లి విద్యను అందిస్తున్న సందర్భంగా మన గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలో లేనట్లయితే పాఠశాలను మూసివేతే సమయం వస్తుంది అందుకని ప్రభుత్వం పాఠశాలను మూసివేయకుండా మన గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాలలను చేర్పించాలని గ్రామ సభలో గ్రామ సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ పిల్లలను మన గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సమావేశంలో తీర్మానం చేశారు. పంచాయతీ తీర్మానం ఆదేశాల మేరకు బుధవారం గ్రామ ఉపసర్పంచ్ అయినటువంటి మహేందర్ తన కూతుర్ని పాఠశాలలో అడ్మిషన్ చేశారు. మహేందర్ మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామానికి ప్రైవేట్ పాఠశాలకు బస్సులను బందు మన గ్రామం విద్యార్థులను మన పాఠశాలలో చేర్పిస్తారని వచ్చే నెల గ్రామసభ సమావేశంలో తీర్మానం చేసి ప్రైవేట్ బస్సులను బందు చేస్తామని ఆయన అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించిన ఎడల పాఠశాలలో విద్యార్థులు లేక ఉపాధ్యాయులు వేరే గ్రామాల పాఠశాలకు వెళుతున్నారు ఉపాధ్యాయుల మన పాఠశాలకు రావాలంటే మన గ్రామం నుండి మన పిల్లలను మనమే పాఠశాలలు చేర్చుకొని వారికి పాఠశాలకు కావలసిన సదుపాయాలను గ్రామం పంచాయతీ అందించే విధంగా ప్రయత్నం చేస్తామని ఉప సర్పంచ్ పేర్కొన్నారు. యొక్క గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామ సర్పంచి కవిత గ్రామం పంచాయతీ గ్రామ సభలో చర్చించాలని ఆయన అన్నారు. గతంలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చేన వేల పాఠశాలలో బాత్రూంలో టాయిలెట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పంచాయతీ సమావేశంలో నిర్వహించిన బాత్రూంలో టాయిలెట్ మంజూరై నిర్మాణంలో కొనసాగుతున్నాయి. అదే పాఠశాలలో అంగన్వాడి భవనం లేక అంగన్వాడి సెంటర్ కూడా పాఠశాలలో కొనసాగుతున్నాయి ఈ ఒక పాఠశాలను దృష్టిలో ఆలోచించి గ్రామస్తులందరూ కలిసి సమావేశాన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీసం ఒక 30 మంది అడ్మిషన్ అయ్యేవిధంగా ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు.

# జనం సాక్షి కథనానికి స్పందన,పాఠశాల భవనాలకు మహర్దశ

## 80.43 కోట్లతో స్కూల్ అంగన్వాడి భవనాల నిర్మాణాలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 (జనం సాక్షి):**చిన్న పరిశోధనాత్మక కథనం సీఎంను కదిలించింది. అందరిని ఉరుకులు పరుగులు పెట్టించింది. ఆగమేగాలపై నివేదికలు తప్పించింది. నియోజకవర్గానికి నిధుల వరద తెచ్చిపెట్టింది. సీఎం ఇలాఖలో పాఠశాల భవనాల అంగన్వాడి భవనాల శిథిల స్థితి పై జనం సాక్షి పరిశోధనాత్మక కథనం ప్రచురించింది."" శిథిల భవనాల కింద చిన్నారుల ప్రాణాలు"" అనే శీర్షికను జనం సాక్షి ప్రముఖంగా ప్రచురించింది. ఈ కథనంపై అధికార యంత్రాంగం కదిలింది. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల భవనాల అంగన్వాడి భవనాల స్థితిగతులపై నివేదిక తయారు చేశారు. ఈ విషయమై కాడ సీఎం దృష్టికి తీసుక వెళ్ళింది. దీనిపై స్పందించిన సీఎం80.43 కోట్ల నిధులు విడుదల చేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ దౌల్తాబాద్ దుద్యాల బొమ్మరాస్పేట్ తోపాటు నారాయణపేట జిల్లా కోస్గి మద్దూర్ కొత్తపల్లి గుండు మాల్ మండలాలలోని వివిధ పాఠశాలలు అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు జరిగింది. ఈ విషయమై జిల్లా అధికార యంత్రాంగం పాలనపరమైన ఆదేశాలు జారీ చేశారు. పరిశోధనాత్మక కథనం చిన్నదైన జనం సాక్షి విద్యార్థులకు పెద్ద మేలు చేసి పెట్టింది. ఓకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు పాఠశాల అదనపు గదులకే కాకుండా అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధుల మంజూరి జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే.. రాష్ట్ర



JANAMSAKSHI DAILY | 11

### శిథిల భవనాల కింద చిన్నారుల ప్రాణాలు

పెచ్చులూడి కూలడానికి సిద్ధంగా ఉన్న తరగతి గదులు

శిథిల గదిలో నాలుగు తరగతులు..

ఆఫీస్ గదే తరగతిగది

ఇప్పటికీ విద్యుత్ సౌకర్యానికి నోచుకోని పాఠశాల

నిరుపయోగంగా కంప్యూటర్లు

అయ్యా వార్ల కోసం

డిప్యూటేషన్‌పై వెళ్లిన టీచర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాఖలో అంగన్వాడి భవనాలు. పాఠశాలల శిథిల భవనాల కింద చిన్నారుల ప్రాణాలు అనే పరిశోధనాత్మక కథనాన్ని జనం సాక్షి ప్రచురించింది. ఈ కథనంపై కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కాడ స్పందించింది. సీఎం ఆదేశాల మేరకు కొడంగల్





నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోని పాఠశాలల్లో నెలకొని ఉన్న స్థితిగతులపై నివేదిక తయారు చేసింది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు తరగతి గదుల స్థితి శిథిలవస్థకు చేరిన భవనాలను గుర్తించి నివేదిక తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి దాదాపు 80.43 కోట్ల నిధులు వెంటనే విడుదల చేశారు. అంగన్వాడి పాఠశాలలకు సొంత భవనాలు జిల్లా పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనపు తరగతుల గదుల నిర్మాణానికి నిధుల మంజూరు జరిగింది. వివిధ పాఠశాలల స్థాయిని బట్టి ఎన్ని అదనపు గదులు అవసరం ఉంటుందో అంచనా వేసి నిధుల విడుదల చేశారు. ఈ మేరకు కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అంగన్వాడి పాఠశాలలు. వివిధ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి పాలనపరమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఈ పనులను అభివృద్ధిలోకి వస్తాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాఖ లో నీ బొమ్మిరాస్పేట్ మండలం లింగ న్ పల్లి దుద్యాల మండలం నాగసారం పాఠశాల స్థితిగతులపై జనం సాక్షి పరిశోధనాత్మక కథనాన్ని ప్రచురించింది. ఈ విషయం కాడ దృష్టికి వెళ్ళింది. పాఠశాల అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపితే నియోజకవర్గం లోని అన్ని మండలాలలో శిథిలవస్థకు చేరిన భవనాల స్థానంలో కొత్త అదనపు గదులను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు దీంతో జిల్లా అధికార యంత్రాంగం కదిలి నివేదిక ను తయారు చేసి ప్రభుత్వానికి నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అంగనవాడి భవనాల నిర్మాణం పాఠశాల అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి విడుదల చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్సార్ సేవలు అమోఘం




**శంకర్ పల్లి, సెప్టెంబర్ 2(జనం సాక్షి)**దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళియులు తెలిపారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శంకర్పల్లి చౌరస్తాలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకం ఫీజు రియంబర్స్మెంట్,108 అంబులెన్స్, ఉచిత విద్యుత్ పథకాలతో ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్ర వేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇల్లు రైతులకు రుణమాఫీ చేసి ఇప్పటికీ రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, పాండురంగారెడ్డి పార్శి బాలకృష్ణ, శేరి అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మెహబూబ్ హుస్సేన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ భవనం ప్రజలకే ఇవ్వాలి

## ఎక్సైజ్ కార్యాలయానికి కేటాయింపు రద్దు చేయాలి



**అల్వాల్, సెప్టెంబరు 2(జనంసాక్షి):**కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించడాన్ని రద్దు చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ తూడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా బుధవారం ఏడో రోజుకు చేరింది. కౌకూర్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. అనంతరం మల్లికార్జున్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటుతో పార్కింగ్, ట్రాఫిక్, సీజ్ చేసిన వాహనాల నిల్వ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.మోడల్ మార్కెట్‌లో వార్డు కార్యాలయం, పల్లె దవాఖాన, గ్రంథాలయం, వ్యాయామశాల తదితర ప్రజోపయోగ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, ప్రజా ప్రయోజనాల కోసం భవనాన్ని వినియోగించే అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మల్లికార్జున్ తెలిపారు.

# మాధవ్‌నగర్‌లో వనమహోత్సవం

## మొక్కల నాటకం




**ఎల్బీనగర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కర్మన్‌ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ్‌నగర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ యూబీడీ సూపర్‌వైజర్ బోడ ఆనంద్, మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, కమిటీ సభ్యులు ముత్యాలు, శ్రీకాంత్, వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

# అర్హులైన ఓటర్ల పేర్లను జాబితాలో నమోదు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్2(జనంసాక్షి):**అర్హత ఉన్న వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ, హైదర్షాకోట్, శివరాంపల్లి ఓటరు కేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పించే ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. బస్తీ సభల్లో జరుగుతున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించి, ఓటర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎన్నికల అధికారి సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఏఈఆర్ఓ బి. సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మైనార్టీ మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### మైనార్టీ శాఖ మంత్రి హజరుద్దీన్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్2(జనంసాక్షి)**మైనార్టీ మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజనను అమలు చేస్తోందని మైనార్టీ శాఖ మంత్రి హజరుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి 95 చెక్కులు మంజూరు కాగా, ఒక్కో లబ్ధిదారుకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన అధ్యక్షునిగా రాముల నాయక్ ప్రధాన కార్యదర్శిగా పల్లె వినోద్ కుమార్





**మొయినాబాద్. జనంసాక్షి సెప్టెంబర్ 02**ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ నూతన అధ్యక్షులు రాముల నాయక్ ప్రధాన కార్యదర్శి పల్లె వినోద్ కుమారులు పేర్కొన్నారు. మొయినాబాద్ మండల ఉపాధ్యాయ టిఆర్టియు టీఎస్ నూతన కార్యవర్గాన్ని జిల్లా బాధ్యులు ఆధ్వర్యంలో ఎన్నుకోగా నూతన అధ్యక్షునిగా నుంచవత్ రాముల నాయక్ అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా పల్లె వినోద్ కుమారులు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన అధ్యక్షలు రాములు నాయక్ ప్రధాన కార్యదర్శుల పల్లె వినోద్ కుమార్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు తమ వంతు కృషిగా ఉపాధ్యాయులతో అందరితో కలిసి పరిష్కారం చేసుకుందామని పేర్కొన్నారు. మొయినాబాద్ మండల లో నూతనంగా మొయినాబాద్ మండల లో నూతనంగా తమపై నమ్మకం పెట్టి గెలిపించినందుకు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రాష్ట్ర జిల్లా మండల ఉపాధ్యాయులు తమపై నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు అందరితో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

# వైఎస్సార్ సంక్షేమ పథకాలు చిరస్మరణీయం

### 17వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

**చేవెళ్ల, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల పట్టణంలోని షాబాద్ చౌరస్తా వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని తెలిపారు. జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం కల్పించి, వ్యవసాయానికి సాగునీటి సౌకర్యం పెంచేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వైద్య ఖర్చుల భారం నుంచి అనేక కుటుంబాలకు ఉపశమనం కల్పించారని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి విద్యకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. పేదల కోసం గృహ నిర్మాణం, అత్యవసర వైద్య సేవల కోసం 108 వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని గుర్తు చేశారు. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా



నిలిచాయని నాయకులు అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, సున్నపు వసంతం, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సర్పంచ్లు నక్క బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి, పడాల ప్రభాకర్, కో-ఆప్షన్ సభ్యులు రవీందర్ రెడ్డి, పడాల రాములు, గుండాల రాములు, పాండు, ఎర్ర మల్లేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, సాయికిరణ్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ ఎక్కడ

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతన్నోల్ల దయాకర్ రెడ్డి

**నవాబుపేట్ సెప్టెంబర్ 2 ( జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యానికి నిరాశగా టిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు సెప్టెంబర్ 2 నుండి 10 చేతి వరకు కాంగ్రెస్ మోసాలపై కథన బేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతన్నల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలనలో 420 హామీలు ఆరు గ్యారెంటీల వైఫల్యాలు 13 డిక్లరేషన్ మోసాలు 1000 రోజులు కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు తీర్చడంలో విఫలం చేసిందని మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆరోపించారు. దీనికి నిరాశగా నవాబుపేట్ మండల కేంద్రంలోని భారీ ఎత్తున రైతులతో బహిరంగంగా ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డులు నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రతి ఇంటింటికి కార్డులు అందజేయడం జరిగిందన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాల రైతుకు రుణమాఫీ, మహిళలకు హామీ బాకీ, వృద్ధులకు బీడీ కార్మికులకు పెట్టిన నెలలు, దివంగులకు పింఛన్ బాకీ, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆడబిడ్డల పెళ్లిలకు తులం బంగారం బాకీ, విద్యార్థులకు స్కూటీ బాకీ, ఫీజు రిమెంబర్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు, రైతు భరోసా నావి ఎకరాల రైతు రుణమాఫీ, వరి పంటకు ప్రతి ఎకరాకు 12,500 హామీ ఆరు పంటలకు ప్రతి ఎగరకు, రైతు కూలీలకు ఉపాధి హామీ



సంవత్సరానికి 12, హామీ రెండు సంవత్సరాలకు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగ లు నిరుద్యోగ భృతి, విద్య భరోసా కార్డు విద్యార్థులకు, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 హామీలు వెయ్యి రోజులలో 33 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమిటో ధైర్యంగా చెప్పాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు, బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన ఘనత మొట్టమొదటిగా మిషన్ భగీరథ, స్మశాన వాటికలు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, రైతుబంధు, గ్రామం పంచాయతీలకుట్రాక్టర్లు, పంచాయతీ కార్మికులనుఅనేక రకాలుగా చేసిన ఘనత బి ఆర్ఎస్ పార్టీకే దక్కిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఎక్కడ కనిపించడం లేదని రైతులకు రుణమాఫీ అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పనిచేసిన ఎక్కడ చూపించాలని మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, నరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కావలి రాజు సంతోష్ కుమార్ ముకుంద రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు మల్లేశం, ఫుల్ మామిడి గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవేందర్, వెంకట్ రెడ్డి,బుచ్చయ్య, మల్లేశం, ప్రకాశం, రాజు,శేఖర్, వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తింసాన్ పల్లిలో మహానేత వైఎస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు

**పెద్దేముల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజా పాలన నేటికీ ఆదర్శమని, ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్ కొనియాడారు.బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని తింసాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అనీఫ్ అధ్యక్షతన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా వర్ధంతి వేడుకలునిర్వహించారు.ముందుగా గ్రామ సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అనీఫ్, ఉపాధ్యక్షుడు రవీందర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారురైతు భరోసా, రుణమాఫీ, గృహజ్యోతి వంటి పథకాలు వైఎస్ఆర్ స్ఫూర్తితోనే అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతకు ప్రతి ఏటా వర్ధంతి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధారం నాగేష్, గుడిసె



నరసింహులు, సయ్యద్ అలీ, గుడిసె రాఘవేందర్, శ్రీశైలం పల్లె ,గుడిసె అశోక్,గుడిసె ప్రభు, బండమీది రమేష్, ఈశ్వర్, వై. ప్రశాంత్, మొల్లగాని సంతోష్, అరుణ్, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

# అవసరాలు గుర్తిస్తున్నాం.. అభివృద్ధి చేస్తున్నాం

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు

### ప్రగతినగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**కీసర, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షుడు ముప్పా రామారావు అన్నారు. కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడా డివిజన్ పరిధి లోని కుందన్‌పల్లి, ప్రగతి నగర్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు.





కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి 60 మీటర్ల పొడవు, ఒక అడుగు వెడల్పుతో యూజీడీ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి, ప్రసాద్ గౌడ్, వరగంటి వెంకటేష్, గోవింద్ సింగ్, దిలీప్, శ్రవణ్ రెడ్డి, కిట్టు, ప్రశాంత్‌తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యిరోజుల పాలనలో హామీల అమలు ఎక్కడ?

- ప్రజలకు ఇచ్చినా ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి
- ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా పోరాటం
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ ఆందోళన
- కాంగ్రెస్ సర్కార్ పై భారీ నిరసన ప్రదర్శన



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చినా ఏ ఒక్క హామీని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చెయ్యడం లేదని ఆరు గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే చేయకపోతే పోరాటాల ద్వారా మెడలు వంచి అమలు చేయిస్తాం అని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పేరును నిరసిస్తూ పట్టణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వెయ్యి రోజులు పాలన చేసి కూడా ప్రజాకాంక్షలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, అందుకే ఈ పోరాటానికి అధిష్ఠానం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో కెసిఆర్ కిట్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాలు, పట్టణాలను ఎంతగానో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కానీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ఆదాయ వ్యయాలను చూసుకోకుండా ఇష్టారాజ్యంగా మేనిఫెస్టో తయారుచేసి ప్రజలను తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు గడిచి వెయ్యి రోజులు అవుతున్న ఇప్పటిదాకా 6 గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తమ తప్పులు ఒప్పుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, కాళేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, రైతులకు ఉచిత కరెంటు వంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన కేసీఆర్ ను తప్పు పట్టడం కాంగ్రెస్ చేతకానితనమని పేర్కొన్నారు. ఉచిత బస్సు ఇచ్చి చేయి దులుపుకున్న రేవంత్ రెడ్డి మహిళలకు 2500 పెన్షన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామన్నారని ఇప్పటిదాకా దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో వైకుంఠ దామాలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు వంటివి నిర్మించి పట్టణ గ్రామీణ ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ పార్టీ నేతలు కెసిఆర్ ను తిట్టడం తప్ప మరో పని లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక తమ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ 200 రూపాయల పెన్షన్ 2000 చేశారని, దీనిని 4000 చేస్తానన్న రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. రైతుబంధుకు 15000 ఇస్తామని చెప్పి గతంలో తమ ప్రభుత్వం ఇచ్చినంత కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చేదాకా పోరాటం తప్పదని, సర్కారు మెడలు వంచి మరి గ్యారెంటీలు అమలు చేసేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపుమేరకు నియోజకవర్గం నలుమూలల నుండి గులాబీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చాయి. కాంగ్రెస్ 420 హామీలను పురస్కరించుకొని 420 అడుగుల ఫ్లెక్సీని రూపొందించారు. ఈ కార్యక్రమంలో నేతలు వి. నారాయణరెడ్డి,ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, నరేందర్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు,బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**మొయినాబాద్, సెప్టెంబర్ 02, జనంసాక్షి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మొయినాబాద్‌లో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు, చేవెళ్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. మొయినాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర హామీలను కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 10న 'చలో హైదరాబాద్' విజయవంతం చేయాలి

### బి.రవి ప్రకాష్

### ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ బి.రవి ప్రకాష్ పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కులు, ఆర్థిక భద్రత, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి ఉద్యోగి మద్దతు ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లలో అసంతృప్తి పెరుగుతుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 'చలో హైదరాబాద్' కార్యక్రమ విజయవంతానికి సంబంధించి బుధవారం నాంపల్లిలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యక్రమ విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా బి.రవి ప్రకాష్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.'చలో హైదరాబాద్' కేవలం ఒక కార్యక్రమం కాదని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వానికి బలమైన సందేశం ఇచ్చే ఐక్య ఉద్యమమని పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న భారీ సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు.



## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో 600 మంది కార్మికులకు బ్లాంకెట్లు, స్వీట్లు పంపిణీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కుషాయిగూడ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న 600 మంది కార్మికులకు బ్లాంకెట్లు, స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన రాక్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన రాక్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని కార్మికులు, పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్మికులకు బ్లాంకెట్లు, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాక్స్ టీమ్ అధ్యక్షుడు గాదం శివ, ప్రధాన కార్యదర్శి యాళ్లబండి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఎన్. మూర్తి, ట్రెజరర్ సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సీహెచ్‌వీ రాము, రామకృష్ణ, నానిబాబు, ఈశ్వర్, తిరుపతిరావు, అడ్వైజర్లు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో రౌడీషీటర్ దారుణ హత్య



**రాజేంద్రనగర్, సెప్టెంబర్2 (జనంసాక్షి) :** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ కాజీ సోహెల్ (25) దారుణ హత్యకు గురయ్యాడు. బుధవారం ఉదయం 6:50 గంటల సమయంలో 100కు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో ఉన్న సోహెల్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అలీనగర్‌కు చెందిన సోహెల్‌పై గతంలో 307 సెక్షన్‌తో పాటు నాలుగు కేసులు నమోదై ఉండగా, రౌడీషీట్ కూడా తెరిచి ఉంది. పాత కక్షల నేపథ్యంలో ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి, నిందితుల కోసం దర్యాప్తు చేపట్టారు.

## సెల్ఫీలతో సందడిగా మారిన లక్ష్మీ మహల్



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని లక్ష్మీ మహల్ సినిమా థియేటర్‌లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి ఇరుముడి సినిమాను విక్షించారు. ఈ సందర్భంగా థియేటర్‌లోని ప్రేక్షకులు, అభిమానులు పైలెట్ రోహిత్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి, ఫోటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. అభిమానులతో సరదాగా ముచ్చటిస్తూ, ఆత్మీయంగా గడిపారు.కార్యకర్తలు, అభిమానులతో కలిసి సాధారణ ప్రేక్షకుడిలా సినిమా వీక్షిస్తూ ఆత్మీయతను చాటుకున్న పైలెట్ రోహిత్ రెడ్డి .పైలెట్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అబిమానులు తదితరులు ఉన్నారు.

### వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని

# వెయ్యి రోజులుగా ప్రజలకు నరకాన్ని చూపిస్తున్న కాంగ్రెస్

### ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

### కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని పథకాలతో కూడిన 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన





**ఆమనగల్ సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు 33 నెలలు పూర్తయిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజవర్గంలోని ఆమనగల్ పట్టణం నుండి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా పిలుపుమేరకు కదనభేరి పూరించారు. నియోజక వర్గంలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, చారగొండ మండలాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆమనగల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి పెద్ద ఎత్తున మహిళలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడమ సత్యం,ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,రజనీ సాయిచంద్,విజితా రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డులను సభలో ప్రదర్శించారు. రైతు భరోసా,వరి పంటకు 500 బోనస్ రైతు కూలీలకు ఉపాధి హామీ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల బాకీ..విద్యా భరోసా కార్డు విద్యార్థులకు స్కాలర్షిప్లు,కార్మికులకు మహిళలకు రూ.2500 పెన్షన్ వృద్ధులు,బీడీ కార్మికులకు పెన్షన్ దివ్యాంగులకు పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈనెల 5న కల్వకుర్తిలో రైతులు,విద్యార్థులు,నిరుద్యోగులు యువకులతో భారీ సమరభేరి పూరించడం జరుగుతుందని జైపాల్ యాదవ్,ఉప్పల వెంకటేష్ గుప్తా తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం బి ఫామ్ ఎవరికి ఇచ్చినా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి కల్వకుర్తిలో కెసిఆర్ జెండాను ఎజెండాను గెలిపించాలని కోరారు.ముఖ్యంగా రైతు భరోసా,రైతు భీమా తో పాటు యూరియా,విద్యుత్ భూ సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని ఈ ప్రభుత్వ మెడలు వంచి సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్,అర్జున్ రావు,కంబాలపల్లి పరమేష్,మాజీ జెడ్పిటిసిలు విజితా రెడ్డి,జర్పుల దశరథ్ నాయక్,పద్మ నర్సింహా,విజయ్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి,ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రామకృష్ణ,మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎనుమల్ల రమేష్,మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాగిళ్ల జగన్,ఎంగలి భాగ్యలక్ష్మి రఘు,పుల్లారెడ్డి అనుష శ్రీశైలం,దుడ్డు ఆంజనేయులు,యశోదమ్మ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్,జోతయ్య,గుత్తి బాలస్వామి,కుమార్,సైదులు గౌడ్,చుక్క నిరంజన్ గౌడ్,రాజు,ఖలీల్,భాస్కర్,కవిత,మంచుకొండ జగదీష్, ఆచాలీ, కిషోర్,వి.సాయిలు,జహంగీర్,సతీష్,సురేష్,కోట శ్రీను, రంజిత్, తోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సలీమ్ కుటుంబానికి అండగా పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి) :** తాండూరు పట్టణ బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సలీమ్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సలీమ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ.. మీకు నేను ఉన్నాను.. అధైర్యపడకండి అంటూ భరోసా కల్పించారు. కార్యకర్తలకు, నాయకులకు కష్టసమయంలో అండగా నిలిచే నాయకుడిగా మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.



## భద్రేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి) :** తాండూర్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయాన్ని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

### ఆందోళనలో లక్ష్మీ ఎన్‌క్లేవ్ కాలనీవాసులు



**అల్వాల్, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ ఎన్‌క్లేవ్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారిందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో ప్రదేశానికి తరలించేందుకు ఇప్పటికే అనుమతి లభించిందని, ఇందుకోసం కొత్త ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు గద్దెను సైతం నిర్మించినట్లు వారు తెలిపారు. అయితే ఏర్పాట్లన్నీ పూర్తయినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించడంలో బొల్లారం విద్యుత్ సెక్షన్ అధికారులు జాప్యం చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, ఇప్పటికే నిర్మించిన గద్దెపైకి ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాలనీ కమిటీ సభ్యులు రాజేందర్‌కుమార్ యాదవ్, శ్రీనివాసులు, వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సర్వనాశనం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**



**శంషాబాద్,సెప్టెంబర్2(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం వెయ్యి రోజుల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, మోసపూరిత వాగ్దానాలు, హామీలతో ప్రజలను మోసం చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి విమర్శించారు.బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాన్ని నిరసిస్తూ శంషాబాద్ జీహెచ్ఎంసి కొత్వాల్‌గూడ 119వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు కొణమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ నిరసన, మహా ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి 118, 119 డివిజన్లు ,శంషాబాద్ మండలం, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 119వ డివిజన్ నుంచి బుచ్చిరెడ్డి, జయసింహ, చిన్నగండు రాజేందర్, మంచరాల శ్రీనివాస్, పరంధాములు, మురళీగౌడ్, జి.వి.సాగర్, రమేష్ రాచమల్ల, వీరమల్ల హన్మంతు, 118వ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, ముఖ్య కార్యదర్శులు జనార్దన్, రావులప్ప, బీసీ సెల్ అధ్యక్షుడు అర్జున్, ఉపాధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, దూడల హరి, కార్యదర్శులు వేణుగౌడ్, బాలరాజ్ గౌడ్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు వై.శ్రీనివాస్, బిక్షపతి, యాదగిరి, మాజీ జెడ్పిటిసి బుర్గుంట సతీష్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం

## 420 అడుగుల బ్యానర్‌తో బీఆర్ఎస్ నిరసన.. పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**కీసర, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో పలు డివిజన్ లలో భారీ ధర్నా.. 420 ఫీట్ల బ్యానర్ ప్రదర్శన.. ప్రజా సమస్యలపై పోరాటం.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం డివిజన్ రాంపల్లి చౌరస్తా మరియు ఘట్కేసర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మ రక్షణ సభను విజయవంతం చేయండి : కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి



కాప్రా, సెప్టెంబర్ 2 (జనంసాక్షి ) : సెప్టెంబర్ 5న నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 5 న ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేసే క్రమంలో కాప్రా సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్లు సభ్యులతో కలిసి సర్వసన్నాహక విజయవంత గోడపత్రాన్ని విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని వినాయక నిర్వాహక కమిటీ సభ్యులు, లేదా కాలనీ సంఘాల నిర్వాహకులు భక్తులు యువత పెద్దలు విధిగా హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్వదేశం స్వధర్మం శ్వాస సంస్కృతి పరిరక్షణకై గణేష్ సేన భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభను విజయవంతం చేసే క్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల కన్వీనర్లు పాల్గొన్నారు.




# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండాలి

### జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య గౌడ్

### శ్రీ చైతన్య స్కూల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన

**శామీర్ పేట్ సెప్టెంబర్ 2(జనం సాక్షి ) :** జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మజీద్ పూర్ శ్రీ చైతన్య స్కూల్‌లో జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ సైబర్ క్రైమ్ అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అను మానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థు లకు సూచించారు.ఈ సందర్భంగా సీఐ గోపగాని గురువయ్య గౌడ్, మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యార్థులు మరియు ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి, సురక్షితమైన ఆన్‌లైన్ విధానాలను పాటించాలని జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ విద్యార్థులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ముగ్గురమ్మల విగ్రహ ప్రతిష్టపానలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**కాప్రా , సెప్టెంబర్ 2 ( జనం సాక్షి) :** కుషాయిగూడ డివిజన్ సోనియా గాంధీ నగర్, ఎల్లమ్మ,పోచమ్మ,దుర్గమ్మ దేవతామూర్తుల ప్రతిష్టాపన సందర్భంగా జరుగుతున్న బోనాల పండుగకు,ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరు కలసి అమ్మవార్లను కొలువాలని, లక్ష్మి సరస్వతి, పార్వతి దేవతల, ప్రతి రూపలే ఈ ముగ్గురమ్మలని , వారి దీవెనలు ఎల్లవేళలా మన అందరిపై వుండాలని కొరకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మిట్టపల్లి విజయ్ గౌడ్, ముద్దగోని రామ్మోహన్ గౌడ్,రావులు కిరణ్ గౌడ్, కనకరాజు గౌడ్, చందర్ గౌడ్, కాలనీల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు అనేకమంది పాల్గొన్నారు.

# మణికొండ, నెక్నాంపూర్ సమస్యలపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్




**రాజేంద్రనగర్, సెప్టెంబర్2 (జనంసాక్షి) :** వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. మర్రిచెట్టు వద్ద జరిగిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి హాజరయ్యారు. అంబేద్కర్ భవనం, శ్మశానవాటిక రహదారి, బుల్కాపూర్ నాలా, మున్సిపల్ భవనం, క్రికెట్ గ్రౌండ్, రహదారులు, విద్యుత్ స్తంభాలు, ఇంటి నంబర్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు తదితర సమస్యలను ఛార్జ్‌షీట్‌లో ప్రస్తావించారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకూ మోసమే..

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

## నేరేడ్‌మెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ ధర్నా



మల్కాజిగిరి సెప్టెంబర్ 2 (జనం సాక్షి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ బుధవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం కొలువుదీరి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, యువతులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, ఆటో కార్మికుల సంక్షేమం వంటి గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలకు బాకీ పడిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత, అనిల్ కిషోర్ గౌడ్, శిరీష, జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, హనుమంతరావు, అమినుద్దీన్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్

## ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, సెప్టెంబర్ 02 (జనం సాక్షి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద 'పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేయి రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపిస్తూ 420 మీటర్ల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. మూడేళ్ల పాలనలో ప్రజల కోసం చేసిందేమీ లేకపోయినా ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. కనీసం ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేత ముఠా జైసింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు ముషీరాబాద్ నియోజకవర్గంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడ్డగోలు పాలనతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, గోక నవీన్, తలారి శ్రీకాంత్ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, ఆర్. మోజెస్, వై. శ్రీనివాస్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శని, ఆదివారాల్లో మెగా ఎస్ఐఆర్ కార్యక్రమాలు

## ఓటర్ల సౌలభ్యం కోసం ప్రతి గ్రామంలో ప్రత్యేక ఏర్పాట్లు

## ఆర్డీవో పార్థసింహారెడ్డి



చేవెళ్ల, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) ఓటర్ల సౌలభ్యం కోసం చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో మెగా ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చేవెళ్ల ఆర్డీవో, ఈఆర్ఓ పార్థసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ.. మెగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ఓటర్లు తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు అవసరమైన ఆధారాలను సమర్పించాలని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గతంలో ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన అర్హులు కూడా తమ ఓటు హక్కును పునరుద్ధరించుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఎస్ఐఆర్ రోజుల్లో గ్రామస్థాయిలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. మెగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థాయిలోని అన్ని ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువజన, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని ఆర్డీవో కోరారు.

# గిరిజన కుటుంబానికి చెందిన నిర్మాణంలో ఉన్న ఇల్లు కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



బొంరాస్‌పేట, సెప్టెంబర్ 1 (జనంసాక్షి): మండల పరిధిలోని ఊరేనికి తండాలో గిరిజన కుటుంబానికి చెందిన నిర్మాణంలో ఉన్న ఇల్లు కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గిరిజన కుటుంబానికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని, ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి బాధితుల కుటుంబాన్ని పరామర్శించకపోతే పర్యటనను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుస్స చంద్రయ్య, మల్కయ్య, సత్యనారాయణ, సుశీల బాయి, రేవంత్, రోహిత్, శంకర్ నాయక్, బిమ్లా నాయక్ పాల్గొన్నారు.

# బొంరాస్ పేట నూతన ఎంపీడీవోగా దయానంద్ బాధ్యతల స్వీకరణ



బొంరాస్ పేట, సెప్టెంబర్ 2(జనం సాక్షి) : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా దయానంద్ ఇన్చార్జి ఎంపీడీవో వెంకన్ గౌడ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవో రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి పదోన్నతిపై రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకన్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రవి నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ వర్ధంతి

## ఘన నివాళులర్పించిన మున్సిపల్ అధ్యక్షులు ఎం.డి. గౌస్ పాషా



రంగారెడ్డి సెప్టెంబర్ 2 (జనంసాక్షి) : దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17 వ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. గౌస్ పాషా ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం మనందరి బాధ్యతని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



మొయినాబాద్ : జనం సాక్షి సెప్టెంబర్02 తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్రంలో రాజకీయ శక్తిగా ఎదుగుతున్న తరుణంలో మంగళవారం సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కే అనిల్ పైన బుధవారం నాడు మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కుమ్మరి శివశంకర్ ప్రజాపతి టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి బేగరి రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా తన బాధను వ్యక్తపరచవచ్చు కానీ కానిస్టేబుల్ గా కే అనిల్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా రక్షకబటులు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షులు కవిత పైన ఇలాంటి వ్యాఖ్యలు పునర్వతమైతే సహించేది లేదని అన్నారు నిధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలని చట్టపరమైన కేసులు నమోదు చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు యండి అన్వర్ ఖాన్, మొయినాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మహమ్మద్ నూర్ భాయ్, ఎనుగు సంజీవ రెడ్డి కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, బొక్క సురేందర్ రెడ్డి, చాకలి విక్రమ్, మాలని రాజు, యండి యూనిస్, సల్ల ఆంజనేయులు ముదిరాజ్, అబిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు రావాల్సిన ప్రతి బాకీ వసూలు చేస్తాం

## కాంగ్రెస్ 6 గ్యారెంటీలపై పైలెట్ రోహిత్‌రెడ్డి సమరశంఖం

**420 హామీల ఫ్లెక్సీతో భారీ ర్యాలీ.. భారీ ఫ్లెక్సీతో ఇందిరా చౌక్ రౌండప్**

**తులం బంగారం ఎక్కడ? కనీసం స్కూటీ బొమ్మ అయినా ఇచ్చారా? : మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి)** హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు.. ఇక మాటలు వినేది లేదు.. బాకీలు చెల్లించే వరకు పోరాటం ఆగదు అంటూ తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది.. ఆ బాకీని ప్రజలే వసూలు చేసుకోవాలి అంటూ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం తాండూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం భారీ రాజకీయ ప్రదర్శనగా మారింది. తాండూర్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభమైన కార్యక్రమం.. ఇందిరాచౌక్ వరకు వేలాది మందితో సాగిన భారీ ర్యాలీతో పట్టణం గులాబీమయంగా మారింది.ముందుగా తాండూర్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, వాటి అమలులో వైఫల్యాలను పొందుపరిచిన తాండూర్ చార్జ్‌షీట్”ను, అలాగే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీలను వివరించే బాకీ కార్డును పైలెట్ రోహిత్‌రెడ్డి విడుదల చేశారు.అనంతరం వేలాదిగా తరలివచ్చిన తాండూర్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 420 హామీలను ప్రస్తావించే భారీ ఫ్లెక్సీతో ఇందిరాచౌక్ వైపు భారీ ర్యాలీగా బయలుదేరారు. తాండూర్ పట్టణం మొత్తం గులాబీమయంగా మారింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఇందిరాచౌక్ జనసంద్రంగా మారింది. 420 హామీల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ ఇందిరాచౌక్ చుట్టూ రౌండప్ నిర్వహించారు. భారీ జనసందోహంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఇంత భారీ సంఖ్యలో తరలివచ్చిన తాండూర్ ప్రజలకు శిరస్సు వంచి అభివాదం చేస్తున్నా. మీ పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. 100 రోజుల్లో 420 హామీలు అమలు చేస్తామని చెప్పి దాదాపు 1000 రోజులు అవుతుంది.



హామీలు అమలు చేయకుండా ప్రజలను తిప్పలు పెడుతున్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మిన తాండూర్ ప్రజలు మోసపోయారు అని మండిపడ్డారు.

**మహిళలకు రూ.82,500 బాకీ..**

మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చారు. 33 నెలలు గడిచాయి. అంటే ఒక్కో మహిళకు రూ.82,500 బాకీ పడ్డారు” అని రోహిత్‌రెడ్డి లెక్క చెప్పారు.

**పెన్షన్ రూ.4 వేలు అన్నారు.. బాకీ ఎంత?**

వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. మీకు రూ.4 వేల పెన్షన్ వస్తుందా? అంటూ సభలోని ప్రజలను ప్రశ్నించగా..రావడం లేదు అంటూ ప్రజలు బలంగా స్పందించారు. 33 నెలలకు ఒక్కొక్కరికి సుమారు రూ.66 వేల బాకీ పడ్డారని రోహిత్‌రెడ్డి తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, వారికి కూడా 33 నెలలకు సుమారు రూ.66 వేల బాకీ పడ్డారని అన్నారు.

**తులం బంగారం ఎక్కడ?**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో మనోహర్ రెడ్డి గొప్పలు చెప్పారు. మీలో ఎవరికైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వలేదని సమాధానం ఇవ్వడంతో.. ఇదే కాంగ్రెస్ ఇచ్చిన హామీల అసలు పరిస్థితి అని వ్యాఖ్యానించారు.

**కనీసం స్కూటీ బొమ్మ అయినా ఇచ్చారా?**

ప్రతి విద్యార్థినికి స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ.. స్కూటీ ఇచ్చారా? కనీసం స్కూటీ బొమ్మ అయినా ఇచ్చారా? అంటూ రోహిత్‌రెడ్డి ప్రశ్నించారు. యువతకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.12 వేల బాకీ ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి విద్యాభరోసా కింద రూ.5 లక్షలు




ఇస్తామని చెప్పారని, ఆ హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు.

**రైతుల విషయంలోనూ మాట తప్పారు.** బీఆర్ఎస్ హయాంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉండేదని రోహిత్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా పెంచుతామని చెప్పారు. మాట తప్పారు. నాలుగు ఎకరాల రైతుకు రూ.1.02 లక్షల రూపాయలు బాకీ పడ్డారు అని అన్నారు.

రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రతి వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఆరు పంటలకు కలిపి రూ.75 వేల వరకు రైతులకు బాకీ పడ్డారు అని తెలిపారు.

**రూ.500 గ్యాస్ సిలిండర్ ఎక్కడ?**

గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందా? అని సభలోని ప్రజలను ప్రశ్నించగా.. రావడం లేదని ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీని ఇక ప్రజలే వసూలు చేసుకోవాలి అని రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ బాకీ పడింది. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ వర్గాన్ని



చూసినా కాంగ్రెస్ ఏదో ఒక హామీ ఇచ్చింది. కానీ ఆ హామీల అమలులో ప్రజలను మోసం చేసింది. అందుకే తెలంగాణ ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది అని రోహిత్‌రెడ్డి అన్నారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీయాలి..**

ఇకపై కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేను, నాయకులను ప్రజలు కనపడిన చోట ఎక్కడికక్కడ నిలదీయాలి. మీకు ఇచ్చిన హామీ ఏంటి? అమలు చేసినది ఏంటి? అని ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు.

**ప్రశ్నించే గొంతులను అణచలేరు...**

అధికారంలో ఉన్నామని ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్నారని, అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని రోహిత్‌రెడ్డి ఆరోపించారు.అక్రమ కేసులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ భయపడరు. ప్రజల కోసం పోరాటం చేస్తాం. ప్రజల గొంతుగా నిలబడతాం అని స్పష్టం చేశారు.

**తాండూర్ కోసం నేను ముందుంటా..**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి తాండూర్ ప్రజలకు తాను అండగా ఉంటానని రోహిత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.మీ తరఫున కొట్లాడటానికి నేను ముందుంటా. మీ సమస్యలపై ప్రశ్నిస్తాం. మీకు రావాల్సిన హక్కుల కోసం పోరాడుతాం అని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని రోహిత్‌రెడ్డి హెచ్చరించారు.హామీలు నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల ఉసురు, ప్రతి ఒక్కరి శాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు.

ఈరోజు నుంచి ఉద్యమ పోరాటం ప్రారంభమైంది. హామీలు అమలు అయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తాండూర్ ప్రజలకు న్యాయం జరుగుతుంది అని పైలెట్ రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు.చివరగా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన తాండూర్ ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ కిట్‌లతో పేదలకు ఎంతో మేలు

**కాంగ్రెస్ వచ్చాక పథకాన్ని నిలిపివేసింది.. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**శేషుకుమారి పుట్టినరోజున 30 మంది బాలింతలకు కేసీఆర్ తలసాని కిట్లు పంపిణీ**

**అమీర్‌పేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి)** : కేసీఆర్ కిట్‌ల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది పేద కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి పుట్టినరోజు సందర్భంగా అమీర్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో 30 మంది బాలింతలకు కేసీఆర్--తలసాని కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. బాలింతలు, శిశువులకు అవసరమైన బట్టలు, మందులు, సబ్బులు, నూనెలు, బొమ్మలు తదితర వస్తువులతో కూడిన కిట్‌లను దేశంలోనే ఎక్కడా లేని విధంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అందించిందని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేసీఆర్ కిట్‌ల పంపిణీని నిలిపివేసిందని విమర్శించారు. నామన శేషుకుమారి తన పుట్టినరోజు సందర్భంగా అదే తరహాలో కిట్‌లను అందజేయడం అభినందనీయమన్నారు. అమీర్‌పేట ప్రాంతంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లు తలసాని తెలిపారు. అనంతరం ధర్మకరం రోడ్డులోని లక్ష్మీ నర్సింహ విలాస్‌లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని సమక్షంలో



నామన శేషుకుమారి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు నామన సంతోష్‌కుమార్, సురేష్‌గౌడ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, టిల్లు బాయ్, మధుసూదన్‌రావు, పీయూష్‌గుప్త, ఖలీల్, శేఖర్, కొలన్ భూపాల్‌రెడ్డి, గౌతమ్, గోపీలాల్ చౌహాన్, వనం శ్రీనివాస్, బాసా లక్ష్మి, రాణికౌర్, అనితారెడ్డి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభయహస్తం తెలంగాణ ప్రజలకు శూన్యహస్తం

**బిఆర్ఎస్ కౌన్సిలర్ పటేల్ సుప్రీతా కరుణాకర్**

**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి)** : ఇది ప్రజా పాలన కాదు... ప్రజా హేళన... కాంగ్రెస్ అభయహస్తం తెలంగాణ ప్రజలకు శూన్యహస్త మని బిఆర్ఎస్ కౌన్సిలర్ పటేల్ సుప్రీతా కరుణాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హస్తం పాలన పేరుతో వెయ్యి రోజులు పూర్తి చేసుకుని



ప్రజలకు శూన్యహస్తం చూపించిందని, నేడు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ వార్డ్ నెంబర్ 34 పటేల్ సుప్రీతా కరుణాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను గారడీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్రంగా దగాపడ్డారని అన్నారు.వృద్ధులు, వికలాంగులకు రూ.4000 పెన్షన్ ఇస్తామని నమ్మించి మోసం చేశారని, గ్యాస్ సిలిండర్ రూ.500 కే ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పారని విమర్శించారు. ఉన్న రైతులకే దిక్కులేదు, కౌలు రైతులకు కూడా ఇస్తామని మోసం చేశారని అన్నారు.గృహలక్ష్మి పథకం కింద రూ.2500 అబద్ధపు హామీగానే మిగిలిపోయిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, నిరుద్యోగ భృతి లేక రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా హేళన అని, కాంగ్రెస్ అభయహస్తం తెలంగాణ ప్రజలకు శూన్యహస్తంగా మారిందని ఎద్దేవా చేశారు. త్వరలో తాండూరు గడ్డపై టీఆర్ఎస్ జెండా ఎగరబోతుందని, తాండూరు ప్రజలు భవిష్యత్తులో పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# వెయ్యి రోజుల పాలన.. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



చేవెళ్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు హామీలను విస్మరించిందని మండిపడ్డారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంఛార్జి దేశమొల్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ ఎన్ను జంగా రెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, మాల్గారీ విజయభాస్కర్ రెడ్డి, బెగరి నర్సింహులు, దండు సత్యనారాయణ, పెంజార్ల అనంత్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావేద్, రామ గౌడ్, దప్పు చందు, క్రిష్ణా, గుడుపల్లి చంద్ర శేఖర్ రెడ్డి, నత్తి క్రిష్ణా రెడ్డి, కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఆ తర్వాతే నిర్వహించాలి
- బీసీలపై ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోవాలి
- ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలి
- హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆర్.కృష్ణయ్య ఆరోపణ



**మొయినాబాద్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మొయినాబాద్ మండలం రాళ్లగుడిపల్లి గ్రామంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. గతంలో ఉన్న రిజర్వేషన్లను తగ్గించడంతో పాటు మున్సిపల్ ఎన్నికల్లోనూ బీసీలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. మంత్రివర్గంలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకుండా కేవలం ముగ్గురికి అవకాశం ఇచ్చి, ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించారని ఆరోపించారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు, సమాచార శాఖ కమిషనర్లు, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ తదితర కీలక పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ నియామకాల్లో బీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులకు రుణాలు మంజూరు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖలో కీలక నియామకాల్లోనూ బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. బీసీల పట్ల ప్రభుత్వ వైఖరి మారకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.అరుణ్‌కుమార్, నేషనల్ లిబరేషన్ టైగర్ ఫోర్స్ అధ్యక్షుడు రామ్‌గోపాల్ యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, అనంతయ్య, బీసీ యువసేన అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, సర్పంచులు మహిపాల్, రాజు చౌహాన్, బీసీ సంఘం నాయకులు లక్ష్మయ్య, ఆసిరెడ్డి, వెంకట్‌రెడ్డి, భీమ్‌రాజు, లింగం, అశోక్, బక్క కృష్ణ, పీవీ దాస్, రామచందర్, వంశీ పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి భూమిపూజ

**రూ.25 లక్షలు ఎంపీ నిధుల నుంచి మంజూరు**
**భూమిపూజ చేసిన ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**మొయినాబాద్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** మొయినాబాద్ మండలంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్.కృష్ణయ్య బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనయుడు డాక్టర్ ఆర్.అరుణ్‌కుమార్ సూచన మేరకు దేవాలయంలో పేదల పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని చాలాకాలంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఎంపీ నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. దేవాలయానికి ఏళ్లుగా వేలాది మంది భక్తులు వచ్చిపోతున్నారని, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు అనువైన వసతి లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామ్‌గోపాల్ యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే.యాదగిరి యాదవ్, బీసీ సంఘాల నాయకులు రాజేందర్, అనంతయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు ఆశిరెడ్డి, గ్రామ సర్పంచ్ సంధ్య, సుభాష్‌గౌడ్, గ్రామస్థులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నార్సింగ్ సర్కిల్‌లో 28, మియాపూర్ సర్కిల్‌లో 15 కూల్చివేతలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కూకట్‌పల్లి జోన్‌లోని మాదాపూర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి. కుత్బుల్లాపూర్ జోన్‌లోని అన్ని సర్కిళ్లలోనూ అనధికార నిర్మాణాలపై కూల్చివేత చర్యలు చేపట్టారు. గాజులరామారం సర్కిల్‌లో 10, జీడిమెట్లలో 9, కొంపల్లి సర్కిల్‌లో 9, నిజాంపేట్ సర్కిల్‌లో 8 నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. అనధికార నిర్మాణాలపై ప్రతిరోజూ క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ కఠిన పర్యవేక్షణ కొనసాగించాలని టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం, వర్తించే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## ఎన్‌సిసిలో చేరితే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు కెప్టెన్ కె.ఆర్. రావు



**హయత్‌నగర్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఎన్‌సిసి నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 1 (టి) నావల్ యూనిట్ ఎన్‌సిసి సికింద్రాబాద్ గ్రూప్ యూనిట్ కమాండర్ కెప్టెన్ (ఇండియన్ నేవీ) కె.ఆర్. రావు ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. కెప్టెన్ కె.ఆర్. రావుకు కళాశాల ఎన్‌సిసి క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం నిర్వహించిన ఎన్‌సిసి నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కెప్టెన్ కె.ఆర్. రావు మాట్లాడుతూ, ఎన్‌సిసి ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం, బాధ్యతాయుతమైన పౌరసత్వం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు ఎన్‌సిసిలో చురుకుగా పాల్గొని దేశ సేవకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఎన్ సి సిలో నమోదు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎన్‌సిసి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల సబ్ లెఫ్టినెంట్ డా. ఎస్. ధన్‌రాజ్, అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత..



**శంకర్ పల్లి, సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధి హామీ పథకంలో పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎంపీడీవో వి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీబీ జీ రామ్ జీ 2027-28 ఆర్థిక సంవత్సరానికి కావాల్సిన పనులను గుర్తించేందుకు బుధవారం గోపులారం, మహారాజ్‌పేట్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జలసిరి పథకంలో భాగంగా నీటి గుంతలు నిర్మించాలని,ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.గ్రామసభల ద్వారా ప్రణాళిక రూపొందించడం వల్ల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి, రవీందర్ రెడ్డి, ఏపీవో నాగభూషణం,పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకు నిరంతర చర్యలు చేపట్టాలి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్2(జనం సాక్షి):** నార్సింగి సర్కిల్-45 పరిధిలో డెంగ్యూ కేసులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆల్కాపూర్ టౌన్‌షిప్, ఇబ్రహీంబాగ్ చెరువు పరిసరాల్లో దోమల బెడదపై నివాసితుల ఫిర్యాదులతో ది సిటిజన్స్ కౌన్సిల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లింది. జోనల్ కమిషనర్ ఆదేశాలతో ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ, నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టారు. మణికొండ, నెక్నాంపూర్, ఇబ్రహీంబాగ్ ప్రాంతాల్లో ఈ చర్యలను నిరంతరం కొనసాగించాలని కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్ కోరారు.

# 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం!



ఉప్పల్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎక్స్ రోడ్డులో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జరిగిన ఈ ఆందోళనకు ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హామీల అమలుకు కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రకటించాలని, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, పెండింగ్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు గాడిదలను తీసుకొచ్చి ప్రభుత్వ పాలనపై వ్యంగ్యంగా నిరసన తెలిపారు. అలాగే 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించిన బీఆర్ఎస్ నాయకులు.. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించడం, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతని పేర్కొన్నారు. హామీలు అమలయ్యే వరకు ప్రజా స్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు కొనసాగిస్తా మని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, వివిధ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పులు సరిచూసుకుని ఓటు హక్కు పొందండి

- ఓటరు జాబితాలో పేర్లు, వివరాలు పరిశీలించుకోవాలి
- అర్హులైన ప్రతి ఒక్కరూ సవరణ ప్రక్రియలో పాల్గొనాలి
- గ్రామంలో 2,470 మంది ఓటర్లు.. 580 రికార్డుల్లో తప్పులు
- అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



**నవాబుపేట, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** ఓటరు జాబితాలో తప్పులు, పేర్లు, చిరునామాల్లో మార్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని నవాబుపేట ఎంపీడీవో అనురాధ సూచించారు. మండలంలోని ఎల్లకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును కాపాడుకోవాలన్నారు. జాబితాలో పేరు నమోదు కానివారు, వివరాల్లో పొరపాట్లు ఉన్నవారు పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న బీఎల్‌వోల ద్వారా సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఎల్లకొండలో మొత్తం 2,470 మంది ఓటర్లు ఉండగా, 580 రికార్డుల్లో పేర్లు, ఇతర వివరాలకు సంబంధించి తప్పులు గుర్తించినట్లు తెలిపారు. అర్హులు సకాలంలో స్పందించి ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

గ్రామంలో మంజూరైన 21 ఇందిరమ్మ ఇళ్లలో 15 నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఆరు ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, పాత బోరుబావులను మరమ్మతు చేయించుకోవాలని సూచించారు. రేకుల ఇళ్లు ఉన్నవారు వాటిని తొలగించి స్లాబ్ నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి రూ.2 లక్షల సహాయం పొందే అవకాశం ఉందన్నారు.

గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న డ్వాక్రా భవనాన్ని నెల రోజుల్లో పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్‌కు సూచించారు. పార్వతీ పరమేశ్వరుల ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో అనురాధ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సర్పంచ్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎనిమిది నెలల్లో రూ.60 లక్షల విలువైన పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, పాఠశాల భవనాలకు రంగులు, తాగునీటి సదుపాయాలు కల్పించామని, మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంచందర్, జీపీ ఓ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, వీఆర్వోలు ఆంజనేయులు, రామచందర్, బీఎల్‌వోలు భాగ్యమ్మ, సాయన్న, వెంకటేశం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని నేత.. మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ ఇర్షాద్



**తాండూరు సెప్టెంబర్ 2(జనంసాక్షి):** ఎన్నికలంటే హామీలు గుప్పించడమే కాదు, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమని నిరూపించారు తాండూర్ మున్సిపల్ వార్డ్ నెంబర్ 7 కౌన్సిలర్ షేక్ ఇర్షాద్ అహ్మద్. ఎన్నికల ప్రచార సమయంలో వార్డ్ నెంబర్ 7 ప్రజలకు ఇచ్చిన కీలక హామీని ఆయన నెరవేర్చారు. వార్డులోని నాలుగు ప్రాంతాలకు ప్రత్యేకంగా గుర్తింపు పేర్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట మేరకు, ఈరోజు జరిగిన తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారికంగా తీర్మానం ప్రవేశపెట్టారు. కౌన్సిలర్ ప్రతిపాదించిన నాలుగు పేర్లకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది. అవి. హుస్సేన్ నగర్,. కోకిల కాటేజ్, సుప్రీం కాలనీ,. విలేమూన్ చౌరస్తా ఈ నాలుగు ప్రాంతాలకు అధికారిక నామకరణం జరగడంతో స్థానికుల చిరకాల కోరిక నెరవేరినట్లయింది. ఇన్నాళ్లు గుర్తింపు లేకుండా ఉన్న తమ ప్రాంతాలకు ఇప్పుడు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని వార్డ్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షేక్ ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటే నాకు ముఖ్యం. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రతి అంశాన్ని దశలవారీగా నెరవేర్చడమే నా లక్ష్యం. ఇది కేవలం ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. ఎన్నికల హామీని అధికారిక తీర్మానం ద్వారా ముందుకు తీసుకెళ్లడం పట్ల వార్డ్ నెంబర్ 7 ప్రజలు కౌన్సిలర్ కు అభినందనలు తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



**మొయినాబాద్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మొయినాబాద్‌లో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచనలతో మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మొయినాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కోట్ల నరోత్తంరెడ్డి, రవి యాదవ్, శ్రీహరి, సతీష్, స్వప్న, సుధాకర్ యాదవ్, ప్రసాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, నరసింహగౌడ్, జయంత్, మన్నె ప్రభాకర్‌రెడ్డి, మధు, సాగర్, సాయిలు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి.. 'బాకీ కార్డు'తో బీఆర్ఎస్ నిరసన

**కాంగ్రెస్‌పై ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి విమర్శలు**



**ఎల్బీనగర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ బాకీ కార్డు' కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచి కొత్తపేట వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.

మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000 పెన్షన్, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్‌తో పాటు రైతు భరోసా, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కూటీలు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం తదితర ఎన్నికల హామీలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బకాయి ఉందో వివరిస్తూ భారీ ఫ్లెక్సీలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, చంద్రశేఖర్ రెడ్డి మహేష్ ఉద్యమకారులు, వివిధ డివిజన్ల నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాచారం ప్రభుత్వ పాఠశాలలో 'ఆజాద్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం

**యాచారం :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున 'ఆజాద్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత నెల 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ తలారి మహేందర్ మాట్లాడుతూ, చదువుతో పాటు వ్యాసరచన, ఇతర పాఠ్యేతర అంశాల్లో కూడా విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు.

## గర్భిణీ స్త్రీలకు కంజర్ల విజయలక్ష్మి శ్రీమంత కానుక

**గర్భిణీ స్త్రీల సంరక్షణయే తమ ధ్యేయం : కంచర్ల విజయలక్ష్మి.**



**యాలాల (జనంసాక్షి):** యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండే షన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీమంత కనక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కానుకను కంజర్ల విజయలక్ష్మి అందజేశారు. గ్రామంలో మొత్తం 25 మంది గర్భిణీ స్త్రీలకు గడపగడపకు వెళ్లి శ్రీమంత కానుకను అందజేశారు. ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అధినేత కంజర్ల విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల యొక్క సంరక్షణ తమ ధ్యేయమనిపిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కానుకను అందించడంలో తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంగం మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా, మాజీ ఎంపీటీసీ శంకర్, భీమ్ భరత్, ప్రకాష్ గౌడ్, అనిల్ గౌడ్, ఎల్లేష్, అన్వర్, కొకట్ వార్డు సభ్యులు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలిపిన మజ్దూర్ ఆర్టీసీ కాలనీవాసులు

**హయత్‌నగర్ :** హయత్‌నగర్ డివిజన్‌లోని మజ్దూర్ ఆర్టీసీ కాలనీలో గత ఐదేళ్లుగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కాలనీవాసులు ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందించారు. కాలనీలో వరద నీటి పైప్‌లైన్ నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధితో పాటు పలు మౌలిక వసతుల పనులు చేపట్టి కాలనీ అభివృద్ధికి కృషి చేసినందుకు నవజీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

- హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపణ
- ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శ
- రైతు భరోసా, కల్యాణలక్ష్మి, ఉద్యోగాల హామీలు ఏమయ్యాయని ప్రశ్న
- తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా



కొడంగల్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ యార్డు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లెక్సీలు, డప్పు వాయిద్యాలు, నినాదాలతో ర్యాలీ కొనసాగింది. 'జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై నరేందర్ అన్న' అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు భరోసా, కల్యాణలక్ష్మి, తులం బంగారం, రైతు కూలీలకు రూ.12 వేల సాయం, మహిళలకు రూ.500కే వంటగ్యాస్, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గ్రామగ్రామాన తిరస్కరిస్తున్నారని నరేందర్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొడంగల్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్‌యాదవ్, సీనియర్ నాయకులు ఏరన్‌పల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, బొమ్మరాసిపేట మండల అధ్యక్షుడు యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, యువజన విభాగం నాయకులు నరేష్‌గౌడ్, బాకారం అరుణ్, లగచర్ల సురేష్, మడిగే శ్రీనివాస్, మహేందర్, మల్లికార్జున్‌రెడ్డి, బిచ్చిరెడ్డి, ఎద్దు శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.